సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్



వింత దంపతులు

నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధరరావు

పూర్ణా రిలీజ్

నటీనటులు

జమున	కృష్ణంరాజు
కృష్ణకుమారి	నాగభూషణం
జయ	చంద్రమోహన్
పద్మశ్రీ నాగయ్య	అల్లు రామలింగయ్య
పెరుమాళ్ళు	మాడా వెంకటేశ్వరరావు
జి.వి. రామమంగరావు	ఎ. యల్. నారాయణ
కోళ్ళ సత్యం	చలపతిరావు
యాళ్ళ అప్పారావు	ఎం.ఎల్. నారాయణ
బాలనటుడు ప్రకాష్	కట్టా సుబ్బారావు
యడవిల్లి రమ	చంద్రకళ

అతిథినటులు :

ముక్కామల

రావి కొండలరావు

నూతననటుడు :

కె. బాబూరావు

విం త ద ం ప తు లు

కథాసంగ్రహము.

రాఘవయ్య మాస్టారు అంటే ఆ వూళ్లో అందరికీ గౌరవం, అభిమానం ఉన్నాయి. మంచివాడని పేరు తెచ్చుకున్నాడు. ఆయనకి ఒకే ఒక కుమార్తె. పేరు సుశీల. అందచందాల్లోనే కాదు, గుణగణాల్లోకూడా గొప్పది. నౌకరు రంగయ్య ఆ కుటుంబానికి నమ్మిన బంటు.

రాఘవయ్యగారింటి ఎదురుగా అవతారం అనే ఆయన ఉన్నాడు. అతను సుశీలమీద కన్నువేశాడు. ఎలాగైనా ఆమెను పెళ్లి చేసుకోవాలనే సంకల్పంతో వున్నాడు. ఈ విషయం రాఘవయ్యగారిదగ్గర కదిపి చూశాడు. ఆయన మండిపడ్డాడు. నా కూతుర్ని నీలాంటి రెండోపెళ్లివాడికిచ్చి చెయ్యవలసిన దుస్థితిరాదు. మళ్ళీ ఎన్నడూ ఆ ప్రసక్తి తీసుకురావద్దన్నాడు. అవతారం అంతటితో ఆగిపోయేరకంకాదు. తనకివ్వవలసిన బాకీ మొత్తానికి ఇంటిమీద జప్తు తీసుకువస్తానని బెదిరించాడు. అరిచి వెళ్ళాడు.

రాఘవయ్యగారిదగ్గర చిన్నప్పుడు విద్యనభ్యసించిన యువకుడు, నారాయణరావు – మాస్టారు ఎలావున్నారోనని చూసిపోదామని వచ్చాడు. మాస్టారి కుటుంబపరిస్థితుల్ని అర్థంచేసుకున్నాడు. తన ఆస్తి అమ్మి అవతారం బాకీతీర్చి గురువుగారి పరువు నిలిపాడు. సుశీలని అతను ఆకర్షించాడు. నారాయణరావు తన హృదయంలో ఆమెను నిలుపుకున్నాడు. వీరి చనువును అవతారం అపార్థాలుకల్పించి, ప్రచారం చేశాడు. మాస్టారు ఈ వార్త విని మంచం ఎక్కాడు. సుశీలను తాను పెళ్లిచేసుకుంటానని నారాయణరావు వాగ్దానం చేశాడు. ఆ ఆనందంతో కన్నుమూశాడు రాఘవయ్యగారు.

సుశీల తనను పెళ్లి చేసుకోలేదనే కక్షతో, ఆమె జీవితాన్ని నాశనం చేయటానికి పూనుకుంటాడు అవతారం. అతని అనుచరుడు సర్వనామం అందుకు అగ్నికి వాయువులా తోడవుతాడు. ఒకప్రక్క సుశీల కాపురంలో నిప్పులు పోస్తూనే రెండో ప్రక్క అనాథాశ్రమం నుంచి కస్తూరిని తెచ్చుకొని పెళ్ళిచేసుకుంటాడు.

అవతారం అసలే అనుమానపు మనిషి. అందులోనూ రెండో పెళ్ళివాడు. భర్తే భార్యకు సర్వస్వమని మారిపోస్తాడు. ఈ లోగా సుశీలను నారాయణరావు అనుమానించేలా చేసి యింట్లోంచి వెళ్ళగొట్టిస్తాడు అవతారం. అప్పటికి సుశీల గర్భవతి.

కస్తూరి ఆడపిల్లను కన్నది. నారాయణరావు తనింటికి వచ్చి కస్తూరితో మాట్లాడ్డం భరించలేకపోయాడు అవతారం, భార్యను పీకనొక్కి పారేశాడు. ఆమె దేహాన్ని ఎవరూ చూడకుండా పెట్టెలో పెట్టి ఊరికి దూరంగా గొయ్యితీసి, గోతిలో కప్పెట్టాడు.

కాలచక్రం గిర్రున తిరిగింది! 20 ఏళ్లు గడిచాయి! పట్నంలో పేరుమోసిన ధనవంతుడు గజపతిగారి అబ్బాయి జగపతిని తనకూతురు ప్రేమించిందని తెలుసుకొని, ఆనందంలో ఉబ్బి తబ్బిబ్బవుతాడు, అవతారం. వారి ఇద్దరి వివాహానికి అంగీకరిస్తాడు. పెళ్లి చేశాక తెలుసుకున్నాడు అవతారం- అల్లుడు గజపతిగారి అబ్బాయి కాదని! తను మోసపోయినందుకు చిరాకు పడ్డాడు. అల్లుడొస్తే కాళ్లు విరగ కొట్టాలనుకున్నాడు. అల్లుడు హనిమూన్ నుంచివచ్చి యింట్లోనే వున్నాడని తెలుసుకున్న అవతారం చక్ర

చకా మేడమీదికి వెళ్ళాడు. అల్లుడు గదిలోనే ఉన్నాడు. అమ్మాయిని కిందికి వెళ్లమన్నాడు. కర్రెత్తి "నువ్వుచేసిన లుచ్ఛాపనికి శిక్ష ఏమిటో తెలుసా" అంటూ అల్లుడిని కొట్టబోయాడు. అల్లుడు అరిచాడు- "ఆగండి మామగారూ! హత్యచేసినవాడికి ఏం శిక్ష విధిస్తారో తెలుసా?" అనడిగాడు. అవతారం ఆగిపోయాడు అల్లుడు చెప్పేది వింటున్నాడు. "గొయ్యి-పెట్టె కథ నాకుతెలుసు" అన్నాడు. అవతారం గుండె ఆగినంత పనయింది. ఎవరికీ తెలీదనుకున్న విషయం అతనికెలా తెలిసింది? ఎలా తెలిసిందో ఎంత ఆలోచించినా దొరకలేదు. ఇప్పుడు ఇతన్ని ఏమన్నా తనగుట్టు బయటపడి ఉరిశిక్ష పడుతుంది. ఇది తప్పించుకోవాలంటే తను అల్లుడిగార్ని మర్యాదగా చూసుకోవడమొక్కటే మార్గం! అనుకున్నాడు అవతారం.

★ మహామహుల్ని తలక్రిందులు చేసిన అవతారం
ఆ తర్వాత ఏం చేశాడు?

★ సుశీల, నారాయణరావులు కలుసుకున్నారా?

★ అవతారం రహస్యం తెలుసుకున్న ఆ అల్లుడెవరు?

★ వివరాలు వెండితెరమీద చూడండి!

పాటలు

పాట 1 — రచన : దాశరథి

పాడినవారు : పి. సుశీల, యస్.పి బాలసుబ్రహ్మణ్యం

సుశీల : కలలన్నీ నిజమైన కమ్మని వేళ
కలకాలం నిలవాలి వలపుల వేళ
పూవులో తావిలా
నాలోని అణువణువూ నీదే కాదా ॥కలలన్నీ॥

సుశీల : ఎదురుగ నీ వుంటేచాలు
వేరే స్వర్గాలే లేవు

రావు : ఎంతగా చూసినా తనివి తీరదు
మమతలో తేలినా మనసు నిండదు

సుశీల : యుగాలు నీతోనే గడపాలి

రావు : జగాలు నీ ఒడిలో మరవాలి ॥కలలన్నీ॥

రావు : మల్లెలు చల్లే నీ చిరునవ్వే
కాళ్లకు బంధం వేసేను

సుశీల : గడియయే యుగముగా వేచియుందును
మనసులో మమతతో ఎదురు చూతును

రావు : ఇరువురి హృదయాలు ఒకటేలే

సుశీల : తరగని ప్రణయాలు మనవేలే ॥కలలన్నీ॥

పాట నెం. 2 — రచన: దాశరథి

పాడినవారు: పి. సుశీల

యుగమే మారినా
జగమే మారినా
మగువ జీవితం మారదా ॥యుగమే॥

అర్పించెను తనువునూ
అందించెను మనసునూ
అనురాగ ఫలితమూ అవమానమా
చల్లనీ కాపురం చూడలేరు
ఇంటిలో చిచ్చునే రగిలించేరు ॥యుగమే॥

ఎంతవరకు పయనము
అంతులేని గమ్యము
అడుగడుగున జడిపించే వంటరితనము
ఆశయే జ్యోతిగా అవతరించునమ్మా
చింతలూ చీకటులూ అంతరించునమ్మా

పాట 3 — రచన: డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు: పి సుశీల

సుశీల : తీగకు పువ్వే అందం, గూటికి గువ్వే అందం
ఈ ఇంటికీ ఎవరందం, నా కంటికీ ఎవరందం
ఓ బాబూ నీవేరా, నా బాబూ నీవేరా ॥తీగకు॥
కాఱుచీకటి ముసిరే వేళ వేగుచుక్క వెలుగు
మండుటెండలు కాల్చేవేళ వాన చినుకే వరము
ఇన్నాళ్లు మూగవోయిన ఈ తల్లి జీవితాన
అందాల నీ చిరునవ్వే ఆశాకిరణం ॥తీగకు॥

అమ్మ పాట వింటుంటే అన్నీ మరచి చూశావూ
నాన్న పిలుపే విన్నావంటే నన్నుకూడా మరిచేవు

రఘు : అమ్మా - నాన్న ఏడమ్మా

సుశీల : ఓ నాన్న నీ కొరకైనా మీనాన్న రావాలి
ఇద్దరినీ చూస్తూ నా ముద్దులన్నీ తీరాలి ॥తీగకు॥

పాట 4 రచన : ఆరుద్ర

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

రఘు : ఏదేదో ఏదేదో లోలోన అవుతూంది
ఉండుండి ఈ గుండె వులికి పడుతూంది
పలకరించి పారిపోతే వూరుకుంటానా ॥ఏదేదో॥
రామచిలకలా, రాజహంసలా రంజు రంజుగావున్నావు
రంభలాగ దిగివచ్చినావు వ్రతభంగమేమో చేసావు
మునిశాపమిస్తా పెనుతాపమౌతా మోహాన నువ్వుపడతావు
॥ఏదేదో॥
టిప్పుటాపుగా షోకు చేసుకుని తిప్పుకుంటు వచ్చావు
ఆడగాలి పడవట్టి నన్ను సుడిగాలిలాగ మార్చావు
తొలిప్రేమ పాఠం నేర్పావు గురువా తుదిదాకా నువ్వే నేర్పాలి
॥ఏదేదో॥
లేతవాళ్ల, నీ లేడికళ్లు బలే వేడి వాడిగా వున్నాయి
దోరవయసు, నీ ఓరచూపు నను తొందర పెడుతున్నాయి
చెలగాటమాడావు మొహమాట పెట్టావు
పెనవేసు కుంటాను చూడు
॥ఏదేదో॥

పాట 5 రచన : కొసరాజు

పాడినవారు : మాధవపెద్ది సత్యం -బృందం

అవతారం: హే రామా

ఏ తీరుగ నను దయ చూచెదవో ఇనవంశోత్తమ రామా
నా తరమా ఈ బాధలు పడగ నళిన దళేక్షణ రామా
అల్లుడు నా పాలిట యముడై అవతరించెగద రామా

సర్వనామం : మొర ఆలకించు రఘురామా

అవ : గుట్టుమట్టులను బయటపెట్టి నా కొంప ముంచెగద రామా

సర్వ : మా దుంపతెంచె జయరామా

కోరస్ : హరె రామ హరె కృష్ణ హరె రామ హరె కృష్ణ
హరె రామ హరె కృష్ణ హరె హరె
హరిలో రంగ హరి హరిలో రంగ హరి

నర : భోజన కాలే హరినామ స్మరణ గోవిందా గోవింద
॥ఏతీరుగ॥

అవ : ఇల్లూ వాకిలి సంతర్పణలతో గుల్లైపోయెను రామా

సర్వ : హే రామా

అవ : ఒళ్లు జూడు శ్రీరామా
మళ్లీ జన్మలో మామగ నన్ను పుట్టించవద్దు రామా

సర్వ : మరువవద్దు రఘురామా

కోరస్ : హరెరామ హరెకృష్ణ హరెరామ హరెకృష్ణ
హరెరామ హరెకృష్ణ హరి హరి
హరిలో రంగ హరి హరిలో రంగహరి

సర్వ : భోజనకాలే హరినామ స్మరణ గోవిందా గోవింద

॥ఏతీరుగ॥

అవ : నాడు గజేంద్రుని కీడు బాపి కాపాడిన పట్టాభిరామా

సర్వ : ప్రహ్లాదుని బ్రోచిన రామా

అవ : ఈ భక్తుని నీవే కావకున్న ఇక నుయ్యే గతి శ్రీరామా
గొయ్యే గతి హే రామా

సర్వ : గొయ్యేగతి హే రామా

కోరస్ : హరె రామ హరె కృష్ణ హరె రామ హరె కృష్ణ
హరె రామ హరె కృష్ణ హరె హరె
హరిలో రంగ హరి, హరిలో రంగ హరి
భోజనకాలే హరినామ స్మరణ గోవిందా గోవింద

॥ఏతీరుగ॥



కాంతి ప్రెస్, విజయవాడ-2. ఫోన్ : 75447

సహాయకులు

దర్శకత్వం	నండూరి గోపాల్
కూర్పు	సి.హెచ్. సుబ్బారావు, జంపనరామయ్య
కళ	వెంకటేశ్వర్రావు
సంగీతం	నాగరాజన్
కెమెరా	సి. సోమశేఖర్
దుస్తులు	సుబ్బారావు, బాలకోటి
ప్రొడక్షన్ మేనేజర్స్	ఎస్. శంకర్‌రెడ్డి, సి.హెచ్. బాపినీడు
ప్రొడక్షన్	జగన్నాథరెడ్డి, రాజు
సెట్	సుందరరాజ్, గోపాల్
ట్రాన్స్‌పోర్టు	ఎస్. మాధు
స్టూడియో కెమెరా	ఎన్.ఆర్.కె. మూర్తి, విజయ్ (వీనస్)
సౌండ్	తంబి, బాలకృష్ణ, భాస్కర్, చిట్టిబాబు (వీనస్) దినకర్, రామకృష్ణ, రాజు (ప్రసాద్)
జూనియర్ ఆర్టిస్టు సప్లయర్	రాము, సింహాద్రి
మేకప్	టి. నారాయణ

స్టూడియోలు : ప్రసాద్, వీనస్, విక్రమ్

అవుట్‌డోర్ యూనిట్ : శారదా ఎంటర్ ప్రైసెస్

సాంగ్స్ రికార్డింగ్ :

ఏ.ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్)

పి.వి. కోటేశ్వరరావు (జెమినీ)

రీరికార్డింగ్ : ఏ.ఆర్. స్వామినాధన్

మాటలు :

టి. రామచంద్రరావు (ప్రసాద్)

ఏ. మోహన్ (వీనస్)

సాంకేతికనిపుణులు

కథ, మాటలు	భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు	దాశరథి, డా॥ సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు
నేపథ్యగానం	పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది
మేకప్	రమేష్, జె. మాధవరావు, పీతాంబరం
సంగీతం	ఎస్.పి. కోదండపాణి
కళ	బి.ఎన్. కృష్ణ
ఫోటోగ్రఫి	శేఖర్ – సింగ్
నృత్యం	తంగప్ప
దుస్తులు	పి. కొండయ్య
కూర్పు	బి. గోపాలరావు
స్టిల్స్	డి. రాధాకృష్ణమూర్తి
డిజైన్సు	ఈశ్వర్
పబ్లిసిటీ–ఇన్–ఛార్జి	మోహన్‌కుమార్
అసోసియేట్ డైరెక్టర్	పెనుమాక కృష్ణమూర్తి
నిర్వహణ	కె. మహేంద్ర

నిర్మాత – దర్శకుడు

కె. హేమాంబరధరరావు